

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


## డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏల నిరవధిక సమ్మె




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 261 పేజీలు - 08 వెల - 05/- గురువారం 17-09-2026


# ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా తిరుమల



### భక్తుల సౌకర్యార్థం 32 ఈవీ బస్సులు అందించిన రిలయన్స్, భారత్ బయోటెక్

- భక్తుల అనుభూతిని పెంచేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్
- రూ.104 కోట్లతో ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం ప్రారంభం
- తిరుమల వచ్చే భక్తులకు ఎల్ఐసీ ఆధ్వర్యంలో రూ.2 లక్షల బీమా
- రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణం లక్ష్యం: సీఎం



తిరుమల, సెప్టెంబరు 16:- తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమలలో భక్తులకు మెరుగైన అనుభూతిని అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మికత, సేవాభావం, ఆధునిక సాంకేతికతను సమన్వయం చేస్తామని చెప్పారు. తిరుమల కొండల్లో 89.5

మిగతా 2లో

# 22ఏ భూములపై

## గుడ్‌న్యూస్.. సీఎం రేవంత్ కీలక హామీలు

క్రమబద్ధీకరించిన, వేలం భూములకు 22ఏ నుంచి విముక్తి కల్పిస్తామన్న రేవంత్

- 22ఏ సమస్యల్లో 12 అంశాలను గుర్తించినట్లు సీఎం వెల్లడి
- యూఎల్‌సీ భూములపై త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని ప్రకటన
- పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని హామీ
- పొరపాటున 22ఏలో చేరిన భూములు తొలగిస్తామని భరోసా



22ఏ భూముల సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. 22ఏ సమస్యల్లో 12 రకాల అంశాలను గుర్తించామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. యూఎల్‌సీ భూముల విషయంలో త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని చెప్పారు. అధీకృత లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని సీఎం ప్రకటించారు. హెచ్‌ఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు కూడా చేస్తామన్నారు.

మిగతాది 2లో

# భారత్‌పై 100 శాతం సుంకాలు?

### రష్యా చమురు కొనుగోళ్లపై అమెరికా కీలక బిల్లు!

- రష్యా చమురు కొనుగోలుదారులే లక్ష్యంగా అమెరికా బిల్లు
- భారత్ నుంచి దిగుమతులపై 100 శాతం సుంకాలు విధించే అవకాశం
- ప్రతినిధుల సభలో కీలక అడ్డంకిని దాటిన బిల్లు.. నేడు తుది ఓటింగ్
- సుంకాల నుంచి మినహాయింపు ఇచ్చే అధికారం అధ్యక్షుడికి

2




రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు అమెరికా సిద్ధమవుతోంది. రష్యా నుంచి అధిక మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న భారత్ వంటి దేశాలపై ఏకంగా 100 శాతం వరకు దిగుమతి సుంకాలు (టారిఫ్‌లు) విధించడానికి వీలు కల్పించే కీలక బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో మార్గం సుగమమైంది. 'లిండ్సే గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ బిల్లుకు సంబంధించిన కీలక తీర్మానం మంగళవారం స్వల్ప మెజారిటీతో ఆమోదం పొందింది. ప్రతినిధుల సభలో ఈ తీర్మానానికి అనుకూలంగా 214 ఓట్లు, వ్యతిరేకంగా 211 ఓట్లు వచ్చాయి. ఇద్దరు డెమొక్రాట్లు రిపబ్లికన్లతో కలిసి ఓటు వేయడంతో బిల్లు తుది ఓటింగ్‌కు సిద్ధమైంది.

## అక్టోబర్ 15 నుంచి కొత్త ఛార్జీలు!

- రూ. 2000 దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ ఖరారు
- అక్టోబర్ 15 నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి
- ఈ ఛార్జీలు వ్యాపారులకు మాత్రమే, కస్టమర్లపై భారం లేదని స్పష్టీకరణ
- యూపీఐ వ్యవస్థను నిలబెట్టేందుకే ఈ నిర్ణయమని ప్రభుత్వం వెల్లడి

2




## నెల్లూరులో ఆధునిక పాఠశాల ప్రారంభం.

### రూ.13.41 కోట్ల వ్యయంతో డీఎస్ఆర్ హైస్కూల్ అభివృద్ధి

- విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రత్యేక సదుపాయాలు
- విద్యార్థుల హాజరుపై మంత్రి లోకేష్ సమీక్ష
- విద్యా ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
- పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచన



నెల్లూరు: నెల్లూరు మూలాపేటలో ఆధునిక వసతులతో పునర్ నిర్మించిన డీఎస్ఆర్(దేవిరెడ్డి శారద) ప్రభుత్వ ఉన్నత పాఠశాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ రూ.13.41

మిగతాది 2లో

## వైసీపీ నుంచి మోపిదేవి సస్పెండ్!

- ఐదు నెలల క్రితమే వైసీపీలో చేరిన శ్రీనివాసరావు
- బాపట్ల జిల్లా పార్టీలో గ్రూపు రాజకీయాలు నడుపుతున్నారని ఆరోపణలు
- గత ఎన్నికల్లో రేపల్లె నుంచి ఓడిపోయిన శ్రీనివాసరావు

2



రేపల్లె నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత మోపిదేవి శ్రీనివాసరావును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ వైసీపీ అధినేత జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఐదు నెలల క్రితమే (గత మే నెలలో) శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీని వీడి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జగన్ సమక్షంలో

## సింగపూర్ బృందంతో సీఎం భేటీ

తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్న సింగపూర్ బృందం



- రాష్ట్రంలో అత్యాధునిక మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయన్న ముఖ్యమంత్రి
- సెమీకండక్టర్ పరిశ్రమకు పూర్తి స్థాయిలో సహకారాన్ని అందిస్తామని హామీ

భవిష్యత్తు ప్రపంచ సాంకేతిక రంగాన్ని, కృత్రిమ మేధస్సు విప్లవాన్ని శాసించబోతున్న సెమీకండక్టర్ రంగానికి తెలంగాణ ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరుస్తోంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే వ్యూహంలో భాగంగా, రాష్ట్రంలో సెమీకండక్టర్ పరికరాలు, చిప్ డిజైనింగ్, తయారీ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు

మిగతాది 2లో

## భూ ఆరోపణలపై కవిత కౌంటర్

- ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని సవాల్
- తనతో పాటు పలువురి ఆస్తులపైనా సీబీఐ విచారణకు డిమాండ్
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఎదురుదాడి
- గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని కవిత విమర్శ
- ముఖ్యమంత్రిపై తమకు నమ్మకం లేదని వ్యాఖ్య




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు.

మిగతాది 2లో



2లో

## వివేకా హత్య కేసు నిందితులకు సీబీఐ కోర్టులో ఎదురుదెబ్బ

- డిశ్చార్జ్ పిటిషన్లు వేసిన గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి
- పిటిషన్లకు విచారణార్హత లేదన్న కోర్టు
- నిందితులపై అభియోగాలు విచారణకు అర్హమైనవేనని స్పష్టీకరణ

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో నాంపల్లిలోని ప్రత్యేక సీబీఐ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. తమపై నమోదైన తీవ్ర అభియోగాల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ ప్రధాన నిందితులు దాఖలు

# సింగపూర్ బృందంతో సీఎం భేటీ

కార్పెట్ పరుస్తోంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే వ్యూహంలో భాగంగా, రాష్ట్రంలో సెమీకండక్టర్ పరికరాలు, చిప్ డిజైనింగ్, తయారీ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా, తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ బృందం ప్రకటించింది. శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శాశ్వత కార్యదర్శి (ఇంధన, వాణిజ్య విభాగం) అగస్టిన్ లీ నేతృత్వంలోని బృందం భేటీ అయి విస్తృతంగా చర్చలు జరిపింది. రాష్ట్రంలో అత్యాధునిక మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ పరిశ్రమలకు పూర్తి స్థాయిలో అనుమతులు, సబ్సిడీలు, సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను



కేవలం పర్యాటక రంగంలోనే కాకుండా అంతర్జాతీయ నాలెడ్జ్ హబ్‌గా మారుస్తున్నామని స్పష్టం చేశారు. నెట్-జీరో కార్బన్ విధానంతో నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ, తొలిదశ మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, నైట్ ఎకానమీ ప్రణాళికలను సింగపూర్ బృందానికి వివరించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు తమ ఆఫ్-షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాబోయే డిసెంబరు నెలలో ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు సింగపూర్ బృందాన్ని సీఎం అధికారికంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు కూడా పాల్గొన్నారు.

# భారత్‌పై 100 శాతం సుంకాలు?..

ఇద్దరు డెమొక్రాట్లు రిపబ్లికన్లతో కలిసి ఓటు




వేయడంతో బిల్లు తుది ఓటింగ్‌కు సిద్ధమైంది. బుధవారం ఈ బిల్లుపై తుది ఓటింగ్ జరగనుంది. ఇప్పటికే ఈ బిల్లును అమెరికా సెనేట్ 86-11 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆమోదించింది.
దీంతో ప్రతినిధుల సభలో కూడా ఆమోదం పొందితే, ఇది చట్టంగా మారనుంది. ఈ చట్టం అమల్లోకి వస్తే, రష్యా నుంచి అత్యధికంగా చమురు లేదా సహజవాయువును దిగుమతి చేసుకుంటున్న ఐదు దేశాల నుంచి వచ్చే వస్తువులపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లభిస్తుంది.
ఈ బిల్లులో ఎక్కడా భారత్ పేరును ప్రత్యక్షంగా ప్రస్తావించలేదు. అయితే, ప్రస్తుతం రష్యా నుంచి అధికంగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల జాబితాలో భారత్ ఉంది. ఈ చట్టం అమల్లోకి వచ్చాక కూడా భారత్ టాప్-5 కొనుగోలుదారుల జాబితాలో కొనసాగితే, ఈ సుంకాల నిబంధన పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉంది. భారత్‌తో పాటు చైనా, అజర్‌బైజాన్, హంగేరి, స్లోవేకియా వంటి దేశాలు కూడా ఈ కేటగిరీలో ఉన్నాయి. అయితే, ఈ సుంకాల నుంచి దేశాలకు మినహాయింపు ఇచ్చే అధికారాన్ని కూడా ఈ బిల్లు అధ్యక్షుడికి కల్పిస్తోంది.
ఉక్రెయిన్‌పై యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటున్న రష్యా ఇంధన ఆదాయాన్ని దెబ్బతీయడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని దీని సమర్థకులు చెబుతున్నారు. మరోవైపు, అధ్యక్షుడికి ఇంత విస్తృతమైన టారిఫ్ అధికారాలు ఇవ్వడంపై కొందరు డెమొక్రాట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ బిల్లు రష్యా నాయకత్వం, ఇంధన రంగం, చమురు రవాణాకు వాడే 'షాడో ఫ్లీట్' నౌకలపై అదనపు ఆంక్షలు విధించడంతో పాటు ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను కూడా పొడిగించనుంది. గురువారం తర్వాత ప్రతినిధుల సభ సమావేశాలు విరామంలోకి వెళ్లనున్న నేపథ్యంలో ఈ బిల్లు భవితవ్యం నేడు తేలిపోనుంది.

# అక్టోబర్ 15 నుంచి కొత్త ఛార్జీలు

రూ. 2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4




శాతం మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) విధించే నిర్ణయంపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నూతన విధానం 2026 అక్టోబర్ 15 నుంచి అమల్లోకి వస్తుందని, దీనిపై పునరాలోచన చేసే ఉద్దేశం లేదని ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి వెల్లడించారు. అయితే, ఈ ఛార్జీలు కేవలం వ్యాపారులకు మాత్రమే వర్తిస్తాయని, యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే వినియోగదారులపై ఎలాంటి అదనపు భారం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.
వ్యక్తి నుంచి వ్యక్తికి జరిపే నగదు బదిలీలు (పీ2పీ) ఎప్పటిలాగే ఉచితంగానే కొనసాగుతాయి. అలాగే, క్యూఆర్ కోడ్‌ల ద్వారా నెలకు రూ.1 లక్ష వరకు చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులకు ఈ ఛార్జీల నుంచి మినహాయింపు కల్పించారు. దేశంలో 95 శాతం వ్యాపార లావాదేవీలు రూ.2,000 లోపే జరుగుతున్నాయని ఈ సందర్భంగా అధికారులు గుర్తుచేశారు. యూపీఐ వ్యవస్థను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. గతంలో 'జీరో-ఎండీఆర్' ప్రోత్సాహక పథకం కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ. 2,000 కోట్లు వెచ్చించాల్సి వచ్చేదని, కొత్త విధానంతో ఆ భారం తప్పుతుందని భావిస్తోంది. ఉచిత చెల్లింపుల విధానం దీర్ఘకాలంలో ఏ మేరకు సమర్థవంతంగా కొనసాగుతుందనే అంశంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ వ్యక్తం చేసిన ఆందోళనల నేపథ్యంలోనే ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిని 'యూపీఐ పన్ను'గా అభివర్ణించిన ఆయన, అమెరికా ఒత్తిళ్లకు ప్రధాని మోదీ తలొగ్గారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఖండించింది. దేశంలో స్వయం సమృద్ధమైన, అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగానే ఈ నిర్ణయాలు తీసుకున్నామని, ఇందులో ఎటువంటి విదేశీ ఒత్తిడి లేదని స్పష్టం చేసింది.

# నెల్లూరులో ఆధునిక పాఠశాల ప్రారంభం

ఉన్నత పాఠశాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. దేవిరెడ్డి శారద ఛారిటబుల్





ట్రస్ట్ రూ.13.41 కోట్ల సీఎస్ఆర్ నిధులతో పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, మేనేజింగ్ ట్రస్టీ డి.సుధాకర్ రెడ్డి, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ డి.ప్రభాకర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆధునీకరించిన డీఎస్ఆర్ గవర్నమెంట్ హైస్కూల్ ను రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని, శ్రీమతి దేవిరెడ్డి శారద విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు.

**రూ.13.41 కోట్ల వ్యయంతో డీఎస్ఆర్ హైస్కూల్ అభివృద్ధి**

డీఎస్ఆర్ కన్ స్ట్రక్షన్స్ అధినేత దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి రూ.13.40 కోట్ల దాతృత్వంతో పాఠశాలను పునర్ నిర్మించారు. రెండంతస్థుల్లో సుమారు 24 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 24 తరగతి గదులు నిర్మించారు. విద్యార్థులకు ఆధునిక బోధన అందించేందుకు 15 ఎల్ఈడీ స్క్రీన్ లు, 300 బెంచీలు ఏర్పాటు చేశారు. ప్రస్తుత విద్యా అవసరాలకు అనుగుణంగా పాఠశాలలో ప్రత్యేక ల్యాబొరేటరీలను ఏర్పాటు చేశారు. కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లు విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యకు వేదికగా నిలవనున్నాయి.





అదేవిధంగా ఆర్ట్, మ్యూజిక్, సిక్, స్టోర్, లాంగ్వేజ్ రూమ్‌లు, లైబ్రరీ వంటి ప్రత్యేక సదుపాయాలను కల్పించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ ఆధునిక టాయిలెట్లను ఏర్పాటు చేశారు.

**విద్యార్థుల సమగ్ర వికాసానికి పెద్దపీట**

పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల సమగ్ర వికాసానికి పెద్దపీట వేశారు. బాస్కెట్‌బాల్, పికిల్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, కోకో కోర్టులు సిద్ధం చేశారు. అదే విధంగా ఓపెన్ మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్, కిడ్స్ ప్లే ఏరియా, సెన్సరీ పార్క్, అవుట్‌డోర్ జిమ్, క్రికెట్ ప్రాక్టీస్ నెట్‌లు ఏర్పాటు చేశారు. ప్లే క్లాస్ నుంచి పదో తరగతి వరకు విద్యాబోధనకు అనువుగా పాఠశాలను తీర్చిదిద్దారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి అడుగుపెట్టిన నాటి నుంచి పాఠశాల విద్య పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని వసతులను ఒకే ప్రాంగణంలో సమకూర్చారు.

**పాఠశాల పనితీరుపై మంత్రి సమీక్ష**

పాఠశాల భవనాలను ప్రారంభించిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు.పద్మలత, అధికారులతో మంత్రి సమీక్షించారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టిపెట్టాలని ఈ సందర్భంగా ఆదేశించారు. గతేడాది కంటే విద్యార్థుల ప్రవేశాలు పెరగడంపై హర్షం వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు సాధించాలని ప్రశంసించారు. మధ్యాహ్న భోజనంపై ఉపాధ్యాయుల ఫీడ్ బ్యాక్ వందశాతం ఉండాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావు, మంత్రి పి.నారాయణ, పి.షరణి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూములపై గుడ్‌న్యూస్..

# సీఎం రేవంత్ కీలక హామీలు

(మొదటి పేజీ తరువాయి)

ఇకపై 22ఏ జాబితాలో భూమిని చేర్చడం, తొలగించడం కోసం స్పష్టమైన నిబంధనలు తీసుకొస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. పొరపాటున వ్యక్తిగత భూములు 22ఏ జాబితాలో చేరితే కలెక్టర్లు, ఆర్డీవోలు వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం క్రమబద్ధీకరించిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. వేలంలో కొనుగోలు చేసిన భూములు, బ్యాంకుల్లో తనఖా పెట్టి వేలం వేసిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ధరణి వ్యవస్థపై గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సీఎం విమర్శించారు. నీటి ప్రాజెక్టుల తర్వాత కేసీఆర్ దృష్టి భూములపై పడిందని ఆరోపించారు. భూదోపిడీ ఆలోచనల నుంచే ధరణి పుట్టిందన్నారు. కేసీఆర్, సోమేశ్‌కుమార్ కలిసి ధరణిని రూపొందించారని చెప్పారు. ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టిందన్న ఆరోపణలపైనా రేవంత్ స్పందించారు. అసలు వివాదం 3.73 లక్షల ఎకరాల ప్రైవేట్ పట్టా భూముల గురించేనన్నారు. వాటిని చూపించి కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 2025లో నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు.

# భూ ఆరోపణలపై కవిత కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. 'గుంపు మేస్త్రీ - గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.
ద

## వివేకా హత్య కేసు
## నిందితులకు సీబీఐ కోర్టులో ఎదురుదెబ్బ

ప్రత్యేక సీబీఐ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. తమపై నమోదైన తీవ్ర అభియోగాల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ ప్రధాన నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లను న్యాయస్థానం నిర్ద్వంద్వంగా కొట్టివేసింది. కేసులో ఏ1 ఎర్ర గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్ రెడ్డి, ఏ6 గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు డిశ్చార్జ్ పిటిషన్లను సమగ్రంగా విచారించిన కోర్టు, వాటికి ఎలాంటి విచారణార్హత లేదని తేల్చిచెప్పింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లు, సాంకేతిక ఆధారాలు, సమర్పించిన సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... నిందితులపై ఉన్న అభియోగాలు విచారణకు అర్హమైనవేనని స్పష్టం చేసింది.

## శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామివారిని దర్శించుకున్న బుట్టా రేణుక,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16 ప్రత్యేక పూజల అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన



గణనాథుని దర్శనం.. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థన ఎమ్మిగనూరు: పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ కర్నూలు పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం వేడుకలు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరం తో పాటు పలు గ్రామాలలో బుధవారం



వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని పురవీధుల్లో గణేష్ శోభాయాత్రలు మంగళ వాయిద్యాలు డబ్బులు ఊరేగింపు కోలాటాల మధ్య కనుల పండువగా సాగాయి. తొలుత అమ్మవారిశాలలో ప్రతిష్ఠించిన గణనాథుడిని మొదటగా నిమజ్జనం చేయగా, అనంతరం ఒక్కొక్కటిగా విగ్రహాలు చెరువులు,



కాలువల వద్ద గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. ఈ శోభాయాత్రల సందర్భంగా ఆయా మండపాలు, ప్రధాన కూడళ్ల వద్ద భక్తుల కోసం నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఐ జయప్ప ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కూడా వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

## వినాయకుని లడ్డు ప్రసాదం 56 వేలకు
## వేలంపాటలో దక్కించుకున్న పవన్ కుమార్ రెడ్డి

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 16 పల్లె వెలుగు వినాయక చవితి పండగ పురస్కరించుకొని బుధవారం



నాడు చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలో సాయి కుంట స్ట్రీట్ వినాయకుడు లడ్డు ప్రసాదం వేలంపాట జరిగింది ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వై పవన్ కుమార్ రెడ్డి 56 వేల రూపాయలు వేలం పాట లో స్వామి వారి ప్రసాదమైన లడ్డును దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన వినాయకమయ్య లడ్డు ప్రసాదం వేలంలో దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రసాదాన్ని మా కుటుంబ సభ్యులే కాక గ్రామంలోని ప్రసాదాన్ని పంచడం ఆనందంగా ఉందని స్వామివారి కటాక్షంతో లడ్డు వేలంలో రావడం తనకు ఎంతో మహాభాగ్యముగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

### రేపు విజయవాడలో అధికారికంగా

# శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు

● తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా ఏర్పాట్లు ● హాజరుకానున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ● విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ పిలుపు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్ర కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం (సెప్టెంబర్ 17) రాజధాని ప్రాంతమైన విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పూర్తి అధికారిక లాంఛనాలతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి వేడుకల్లో కృష్ణా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సహా పలువురు కేబినెట్ మంత్రులు, స్థానిక పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) పాల్గొంటారు. వీరితో పాటు వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ (వీఎంసీ) కమిషనర్ తదితర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ, సృష్టికే మూలమైన శిల్ప, వాస్తు, సాంకేతిక కళలకు ఆద్యుడైన భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, సీనియర్ ప్రతినిధులు, విశ్వబ్రాహ్మణ బాంధవులు తమ కుటుంబ సమేతంగా తరలివచ్చి ఈ వేడుకలను జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## ఈనెల 29న పాఠశాలల యాజమాన్యకమిటీ నియామకం



దొర్నిపాడు సెప్టెంబర్ 16 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 29న పాఠశాలల యాజమాన్య కమిటీనియామకఎన్నికలునిర్వహిస్తున్నట్లుమండల విద్యాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగఆయనమాట్లాడుతూఎన్నికలకు సంబంధించి ఈ నెల 18వ తేదీన పాఠశాలల వారీగా ఓటర్ల జాబితాను పాఠశాల లయందు ప్రదర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఇందుకు సంబంధించి ఈనెల 25న అభ్యంతరాలు స్వీకరించి సవరణలు జరుపబడునుఅని ఆయనఅన్నారు, 29న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు

## డిమాండ్ల సాధన కోసం వీఆర్‌ఏల నిరవధిక సమ్మె

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ రెవెన్యూ




సహాయకులు (వి ఆర్ ఏ లు) తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈరోజు 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. బండి ఆత్మకూరు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల వీఆర్‌ఏలు బుధవారం సమ్మెలో పాల్గొన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. తెలంగాణ తరహాలో వీఆర్‌ఏలందరికీ పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీఆర్‌ఏలందరికీ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద వీఆర్వో లుగా పదోన్నతులు కల్పించాలని అన్నారు. మరణించిన వీఆర్‌ఏల స్థానంలో వయస్సుతో సంబంధం లేకుండా వారి నామినీలను వీఆర్‌ఏలుగా నియమించాలని కోరారు. వాచ్‌మెన్, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్, డ్రైవర్ పోస్టులను ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయాలని, జారీ చేసిన జీవో నంబర్ 402ను రద్దు చేసి, అర్హులైన వీఆర్‌ఏలకు ఆయా పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బండి ఆత్మకూరు మండల వీఆర్‌ఏలు కోరారు. డిమాండ్లు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## సుబ్బరాయుని కొత్తూరులో ఘనంగా గణపతి నిమజ్జనం..



పాణ్యం సెప్టెంబర్ 16 పల్లె వెలుగు : మండలంలోని ఎస్. కొత్తూరు గ్రామంలో ఎస్కే యూత్ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మిలటరీ సుబ్బారెడ్డి,అర్చకులు నారాయణ స్వామి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు

# జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం

**☛2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం**

**☛12 విభాగాల్లో పురస్కారాలు.. రూ.2 లక్షల నుంచి రూ.1 లక్ష వరకు నగదు బహుమతులు**

**☛సెప్టెంబరు 28లోగా దరఖాస్తులు**



కర్నూలు, సెప్టెంబరు 16 (పల్లె వెలుగు బ్యూరో): జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవార్డులకు అర్హులైన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 సెప్టెంబరు 28వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా డైరెక్టర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, 2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ--520013 చిరునామాకు పంపించాలని సూచించారు.

కమిటీ విచక్షణాధికారంతో ఎంపిక చేసే పురస్కారాలు

కింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించరు. ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో అవార్డు గ్రహీతలను ఎంపిక చేస్తుంది.

వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం

కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డు

దరఖాస్తుల ఆధారంగా ఎంపిక చేసే అవార్డులు

1. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.2 లక్షలు

జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు అర్హులు.

2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు

గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.

ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

ఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష

ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం మూడేళ్ల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

3. సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

4. ఉత్తమ కార్టూనిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉండాలి.

5. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును పరిగణనలోకి తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు.

6. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

కనీసం ఐదేళ్ల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా అర్హులు.

7. ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

కనీసం ఐదేళ్ల అనుభవం కలిగి ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తుకు ముఖ్య నిబంధనలు

జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తుతో పాటు కనీసం ఐదు వ్యాసాలు, వార్తా కథనాలు, ఫొటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి.

సమర్పించే రచనలు, వార్తా కథనాలు, ఫొటోలు, కార్టూన్లు లేదా వీడియోలు 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) ప్రచురితమైనవి లేదా ప్రసారమైనవి అయి ఉండాలి.

వ్యాసాలు, వార్తా కథనాలు తదితరాలను ఫొటోకాపీల రూపంలో కూడా సమర్పించవచ్చు.

అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు.

ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావిస్తే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం కమిటీకి ఉంటుంది.

ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార, పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు.

# సెప్టెంబర్ 21వ తేది లోపు పెన్షన్ దరఖాస్తులను ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తి చేసి ఎంపీడీఓ లాగిన్స్‌కు పంపాలి

**☛అర్హత కలిగిన దరఖాస్తులను మాత్రమే ఆమోదించాలి**

**☛రోజువారీ పురోగతి నివేదిక అందజేయాలి**

**☛జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ. సిరి**

ఆదేశించారు. దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తులను మాత్రమే ఆమోదించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వృద్ధాప్య, వికలాంగులు, వితంతు పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులను ఎంపీడీఓలు భౌతికంగా పరిశీలించి, అర్హత ఉన్న మహిళలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, అర్హత ఉన్న వాటిని ఆమోదించి, వాటిని 24వ తేదీలోపు నేరుగా సెర్ప్ సి ఈ ఓ కు పంపించాలని, మిగిలిన కేటగిరీలకు సంబంధించిన దరఖాస్తులను, సంబంధిత రాష్ట్ర శాఖాధిపతులకు పంపించాలని కలెక్టర్ ఎంపిడిఓ






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లాలో పెన్షన్ కోసం వచ్చిన దరఖాస్తులను ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తి చేసి సెప్టెంబర్ 21వ తేది లోపు ఎంపీడీఓ లాగిన్స్‌కు పంపాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం పింఛను దరఖాస్తుల ఆమోద ప్రక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా పెన్షన్ కోసం ఇప్పటివరకు 41,000కు పైగా దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ నెల 21వ తేదీలోపు పెన్షన్ దరఖాస్తులను అన్నింటిని ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తి చేసి, సంబంధిత ఎంపీడీఓ లాగిన్స్‌కు పంపించాలని అధికారులను వాటిని ఆమోదించాలని, తహసీల్దార్లు ఒంటరి మహిళల (సింగిల్ విమెన్) పెన్షన్ దరఖాస్తులను ఎంపిడిఓ లాగిన్స్ కు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. చేనేత కార్మికులు, డప్పు కళాకారులు, చర్మకారులు, ట్రాన్స్‌జెండర్లు, కల్లుగీత కార్మికులు, మత్స్య కార్మికులు కేటగిరీలకు సంబంధించిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు భౌతికంగా పరిశీలించి, ఈ నెల 21వ తేదీలోపు ఎంపీడీఓ లాగిన్స్‌కు పంపించాలన్నారు. సంబంధిత వెల్ఫేర్ అసిస్టెంట్ లు కూడా వీటిని పరిశీలించాలన్నారు. అనంతరం 21 నుంచి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు దరఖాస్తులను పరిశీలించి, వృద్ధాప్య, వికలాంగులు, వితంతు పెన్షన్లకు, ఒంటరి లను ఆదేశించారు. సంబంధిత శాఖాధిపతులు ఆమోదించిన దరఖాస్తుల పరిశీలించి, జజూరా రాజు క్రాకు పంపిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

పెన్షన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధారణ, ఆమోదం, ఎంపీడీఓ లాగిన్స్‌కు పంపిన వివరాలతో కూడిన పురోగతి నివేదికను ప్రతి రోజు తనకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దశలో గడువులను ఖచ్చితంగా పాటిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ పథకం కింద ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఆయా శాఖల అధికారులు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

టెలికాన్ఫరెన్స్లో పిడిడిఆర్డిఏ శ్రీధర్ రావు, జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ అవార్డు అధికారి భాస్కర్ నాయుడు, డిడి సోషల్ వెల్ఫేర్ రాధిక, హ్యాండ్లూమ్స్ ఏడి నాగరాజు నాయుడు, మత్స్యశాఖ డిడి రంగనాథ్ బాబు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక నిమజ్జనం





హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 16 మండలంలోని గజ్జహల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వడ్డే గెరి యువకుల ఆధ్వర్యంలో నిమజ్జన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, డప్పు వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. అనంతరం ఎల్ఎల్సీ కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# ఈర్నపాడులో వినాయకుని లడ్డు వేలం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో వినాయకుని లడ్డుకు సంబంధించి బుధవారం వేలం నిర్వహించారు. గ్రామంలోని బిల్డింగ్ ఏరియాలో మహిళలు యువకులు కలిసి వినాయకుని విగ్రహాన్ని నెలకొల్పారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఐదు కేజీల లడ్డుకు వేలం నిర్వహించారు. సిద్ధం రాజేశ్వర్ రెడ్డి అనే యువకుడు 5 కేజీల లడ్డును పదివేల రెండు వందల రూపాయలకు వేలంపాడి లడ్డును దక్కించుకున్నారు. అనంతరం మహిళలు యువకులు ఎంతో ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం



హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 16 గజ్జహల్లి గ్రామంలో వడ్డే గెరి వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని వడ్డే గెరి యువకులు ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువకులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేపట్టారు. డప్పులు, వాయిద్యాల నడుమ యువకులు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేస్తూ వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి వీడ్కోలు పలికారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గ్రామం మార్మోగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. వడ్డే గెరి యువకులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



మహానంది, పల్లె వెలుగు ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నంద్యాల ఏఎస్పీ సుస్మిత పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం ఆంజనేయ పురం చెక్‌పోస్ట్ గాజులపల్లె– నంద్యాల రహదారిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఏఎస్పి వెంట మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి, ఏ ఎస్ ఐ మౌలాలి, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్లు పీరయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే మన ఏకైక లక్ష్యం: ఎన్ఎండీ ఫిరోజ్.

## నంద్యాల టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, బూత్, వార్డు ఇన్‌ఛార్జ్‌ల సన్నాహక సమావేశం.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నంద్యాల మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడమే తెలుగుదేశం పార్టీ ఏకైక లక్ష్యమని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ తెలిపారు . నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మునియార్ ఖలీల్ అధ్యక్షతన నిర్వహించిన నంద్యాల టౌన్ క్లస్టర్, బూత్, వార్డు ఇన్‌ఛార్జ్‌లతో ఆయన విస్తృత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాబోయే కౌన్సిలర్లను, నాయకులను, మహిళా ప్రతినిధులను ఉద్దేశించి ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ మరో నెల రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, మనమంతా అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 20 సంవత్సరాల తర్వాత నంద్యాల మున్సిపల్ పీఠంపై టీడీపీ జెండా ఎగరేయడమే మన లక్ష్యమన్నారు. గత రెండేళ్లుగా రాత్రింబవళ్లు పార్టీ కోసం శ్రమించిన నాయకులు, కార్యకర్తలను కౌన్సిలర్లుగా గెలిపించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు.

గత కొద్ది రోజులుగా తమపై కొందరు కుట్రపూరితంగా ఫేక్ వార్తలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. "ఫరూక్ గారి కుటుంబం, ఆయన కొడుకులు ఎన్నడూ తప్పుడు పనులు చేయరు, తప్పు చేసేవారిని ప్రోత్సహించరు అని తేల్చి చెప్పారు. ఎవరి ఆస్తులను లాక్కోలేదు, ఎవరిపైనా అక్రమ కేసులు పెట్టలేదు" అని ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్ని అసత్యాలు రాసినా, ప్రచారం చేసినా ప్రజాక్షేత్రంలో ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు .

వైసీపీ నేతలు నియోజకవర్గంలో ఎప్పుడూ అందుబాటులో ఉండరని, ఎన్నికల ముందు మాత్రమే వచ్చి రెండు మాటలు మాట్లాడి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. తాము మాత్రం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల పిలుపునకు అర్ధరాత్రయినా స్పందిస్తున్నామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు పెన్షన్లు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు . పెండింగ్‌లో ఉన్న అంతర్గత రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల పనులను శరవేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

"ఇది సినిమా కాదు... డైలాగులు చెప్పి, మీసాలు తిప్పితే ఇక్కడ ఓట్లు పడవు. ప్రజల్లో ఉండి పని చేసి చూపిస్తేనే ఓట్లు వేస్తారు అని అన్నారు . పులులు, సింహాలు లాంటి మాటల డ్రామాలు కట్టిపెట్టి ప్రజా సేవ చేయాలి" అని హితవు పలికారు.

టీడీపీ నాయకులు , కార్యకర్తలు వార్డుల్లో ప్రతి ఇంటికీ వెళ్లాలని, అవసరమైతే వందసార్లైనా ప్రతి గడప తొక్కి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ ఉదయం 5 గంటలైనా, రాత్రి 10 గంటలైనా వార్డుల్లో ఉండేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రతి ఒక్కరూ వ్యూహాత్మకంగా ముందుకు సాగి నంద్యాలలో తిరుగులేని విజయం సాధించాలని కోరారు.

ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ వార్డు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రద్దీ ప్రదేశాలే టార్గెట్.. మహిళా కిలాడీ అరెస్ట్

- **కర్నూలు పోలీసుల అద్భుత ప్రతిభ.. 30 తులాల బంగారం స్వాధీనం**
- **మంత్రాలయం, త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, పాణ్యం పరిధిలోని 4 చోరీ కేసుల ఛేదన**
- **పోలీస్ బృందాలకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ రివార్డులు**






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రద్దీగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ప్రయాణికులు, భక్తుల హ్యాండ్ బ్యాగుల నుంచి బంగారం, పర్సులు కాజేస్తున్న అంతర్రాష్ట్ర మహిళా దొంగను కర్నూలు పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. నిందితురాలి నుంచి రికార్డు స్థాయిలో 30 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు.

మంత్రాలయం ఆరాధనోత్సవాల్లో 24 తులాల చోరీ:

తిరుపతికి చెందిన ఓ భక్తురాలు (భర్త టీటీడీ ఉద్యోగి) అనంతపురంలో వివాహానికి హాజరై, మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల దర్శనానికి వచ్చారు. రోజుకు లక్ష మంది వరకు వచ్చే ఆ రద్దీని ఆసరాగా చేసుకున్న సదరు నిందితురాలు, బాధితురాలి హ్యాండ్ బ్యాగ్ నుంచి ఏకంగా 24 తులాల బంగారు నగలను తస్కరించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

సీసీటీవీ ఫుటేజీలే కీలకం:

బాధితురాలు ప్రయాణించిన మార్గంతో పాటు మంత్రాలయం పరిసరాలు, క్రైమ్ విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక సీసీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితురాలిని అదుపులోకి తీసుకున్నారు. ఆమెను విచారించగా మంత్రాలయంతో పాటు కర్నూలు త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, పాణ్యం పరిధిలోని బస్టాండ్లు, బస్సుల్లో ప్రయాణికుల బ్యాగుల నుంచి చోరీ చేసినట్లు ఒప్పుకుంది. మొత్తం నాలుగు కేసులను ఛేదించి, చోరీకి గురైన 30 తులాల నగలను ఒక్క గ్రాము తగ్గకుండా రికవరీ చేసి నిందితురాలిని రిమాండ్‌కు తరలించారు.

పోలీసు బృందాలకు రివార్డులు:

కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఛేదించిన కర్నూలు త్రీ టౌన్ ఎస్ఐ బాల నరసింహులు, హెచ్‌సీలు శ్రీనివాసులు, నాగరాజు, కానిస్టేబుళు శేఖర్, కృష్ణ, పరమేశ్వరుడు , వీరబాబులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. వ్యాపారులు, ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలు రద్దీ ప్రాంతాల్లో తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

సమావేశంలో డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, త్రీ టౌన్ సీఐ శేషయ్య, ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ్ సింహా పాల్గొన్నారు.

# మహానంది మండలంలో ఉత్సాహంగా వినాయక నిమజ్జనం









మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని గాజులపల్లె, ఆర్ఎస్ గాజులపల్లె, మహానంది, మసీదుపురం, బసాపురం తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగాయి. మూడు రోజులు మండపాల్లో నిత్య పూజలు అందుకున్న వినాయకుడు బుధవారం గంగమ్మతల్లి ఒడికి చేరాడు. వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో స్వామి వారిని ఊరేగిస్తూ రంగులు జల్లుకుని, కోలాటాలు ఆడుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలతో యువత నృత్యం చేసుకుంటూ నిమజ్జనంలో పాల్గొన్నారు. అనంతరం గంగమ్మ తల్లి ఒడికి చేర్చారు. వినాయక చవితి పర్వదినం అనంతరం తెలుగు గంగ కాలువలో జరిగే నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గాజులపల్లె తెలుగు గంగ వద్ద కూటమి నేతలు గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, పడకండ్ల నాగేశ్వరరావు రాత్రి సమయంలో నిమజ్జనానికి ఇబ్బందులు పడకుండా లైట్లు, జనరేటర్, భారీ గేట్లు ఏర్పాటు చేశారు.

# జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఖచ్చితంగా అమలు చేయాలి.



**కేంద్ర ప్రభుత్వ పథకాల కింద పూర్తి స్థాయి అమలకు నిధులను సద్వినియోగం చేసుకోవాలి: నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ, కలెక్టర్ రాజకుమారి గణీయ.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా చూడాలనీ, పథకాల అమలకు నిధులను సద్వినియోగం చేసుకోవాలనీ నంద్యాల పార్లమెంటు సభ్యులు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ (దిశ) సమావేశంలో నంద్యాల పార్లమెంటు సభ్యులు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ,జిల్లా పరిషత్ సీఈఓ ఆర్.సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సిఈవో సుబ్బారెడ్డి, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..జిల్లా పరిధిలో వివిధ శాఖల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు సాధించిన పురోగతి ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. విద్య, వైద్య రహదారులు, నీటి వనరులు, పశుసంవర్ధక శాఖ తదితర కీలక శాఖలు అమలు అవుతున్న కార్యక్రమాలను శాఖల వారిగా సమీక్షించారు.

ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా చూడాలనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలు చేయడం, శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఇప్పటివరకు సాధించిన పురోగతి, నిర్దేశిత లక్ష్యాలు, ఇంకా పూర్తి కావాల్సిన పనులు, ఎదురవుతున్న సమస్యలు, పనుల జాప్యానికి గల కారణాలను చర్చించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు పురోగతిని ఎప్పటికప్పుడు అంచనా వేసి, అవసరమైన సరిదిద్దే చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి పనులు త్రైమాసిక సమీక్షల ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. పరస్పర సహకారంతో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి వీలవుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో నిరంతర పర్యవేక్షణ, సమర్థవంతమైన నిధుల వినియోగం, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లాలో సమగ్ర అభివృద్ధికి మరింత వేగం చేకూరేలా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించారు. జిల్లాను అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ వ్యవసాయం, ఉద్యానవన, పశు సంవర్ధక, భూ రికార్డులు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, సమగ్ర శిక్ష, పంచాయతీరాజ్, =ఔా, =ఉదీ, విద్యుత్, పౌర సరఫరాలు, స్కిల్ డెవలప్‌మెంట్, పరిశ్రమలు, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ తదితర 70కి పైగా శాఖలు, అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి జిల్లాకు మంజూరు అయ్యే నిధులను నిర్ణీత గడువులోగ చేసుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద మొదటి త్రైమాసికంలో కేటాయించిన నిధుల్లో 82 శాతం వినియోగించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన నిధులను కూడా నిర్ణీత గడువులోగా పూర్తిస్థాయిలో వినియోగించేలా చర్యలు చేపట్టాలని సమగ్ర శిక్ష, గిరిజన సంక్షేమం తదితర శాఖలు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పి ఎం -ఎస్ హెచ్ ఆర్ ఐ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాలు తదితర మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని అన్నారు. పి ఎం- జన్ మన్ కింద చేపడుతున్న రహదారులు, హాస్టళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, తదుపరి త్రైమాసిక సమీక్ష నాటికి నిర్దేశిత లక్ష్యాల మేరకు 100 శాతం పురోగతి సాధించేలా కా ర్యా చ ర ణ





రూపొందించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా నిరంతరం పర్యవేక్షించాలని, నిధుల వినియోగం, పనుల నాణ్యత, లక్ష్య సాధనలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు సంబంధించి నిధులు విడుదలకు అవసరమైన ప్రతిపాదనలను వివిధ శాఖల అధికారులు సకాలంలో సిద్ధం చేయాలన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధుల ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదన కూడా వీలైనంత త్వరగా అందజేయాలని తెలిపారు. నందికొట్కూరు మెడికల్ అండ్ హెల్త్ శాఖకు సంబంధించి ఇచ్చిన ఆరోపణపై సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనాధ శరణాలయాలు అంగన్వాడి కేంద్రాల పనితీరు మౌలిక వసతులు అందుతున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. గడివేముల నుంచి నందికొట్కూరు వెళ్లే మార్గంలో కె.సి కెనాల్ రోడ్డు మరమ్మత్తు పనులను త్వరగా తమ పూర్తి చేసి ప్రజలకు రహదారి అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలన్నారు.

ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు మాట్లాడుతూ..ఆళ్లగడ్డ నియోజకవర్గం లో అమలు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతికి నిధుల సద్వినియోగం గురించి సంబంధిత శాఖల అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు. గెట్కేంద్ర ప్రభుత్వాలు పథకాలు నిధులు సద్వినియోగం ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలకు పూర్తిస్థాయిలో నిధులను వినియోగించి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధర్వంలో అమలవుతున్న ఏ బి ఐ పి, ఎన్ ఏ ఐ పి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు.

## యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి

**ఓర్వకల్లులో భారీ పెట్టుబడులకు చర్యలు -- సెమీకండక్టర్, ఫుడ్ పార్క్ పరిశ్రమలకు ప్రోత్సాహం**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాను ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తూ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదం లభించిందని, పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయని వెల్లడించారు. ఈ పెట్టుబడులు కార్యరూపం దాల్చడం ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పడి, యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కర్నూలు జిల్లా వనరులు, భౌగోళిక అనుకూలతలను సద్వినియోగం చేసుకుని ఓర్వకల్లు ప్రాంతానికి సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఐఎస్ఎం (×ావీ) పాలసీ కింద అవసరమైన అనుమతులు, క్లియరెన్స్‌లు లభిస్తే ఓర్వకల్లులో సుమారు రూ.23 వేల కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా స్థానికంగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఓర్వకల్లులో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో పరిశ్రమ ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ఆధారంగా చేసుకుని రిలయన్స్ ప్రతినిధులతో చర్చలు జరిపి కర్నూలు జిల్లాలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించామని తెలిపారు. రిలయన్స్ ఆధ్వర్యంలో ఓర్వకల్లులో మరో ఫుడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. కర్నూలు జిల్లాకు ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్లు కూడా అందుబాటులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. జిల్లాలోని యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పైలట్ శిక్షణ పొందాలని, నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా యువత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా అందుబాటులోకి వచ్చే ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కళాశాల డీన్ శౌరుల్, తదితరులు పాల్గొన్నారు.

## బండి ఆత్మకూరు మండలంలో ఘనంగా నిమజ్జనం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16 : బండి ఆత్మకూరు మండలంలో బుధవారం వినాయక నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బండి ఆత్మకూరు మండలంలో మూడు రోజుల క్రితం 100కు పైగా విగ్రహాలను నెలకొల్పారు. గ్రామాలలో కొలువున్న గణనాథులకు చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు ప్రజలు పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. వినాయక ఉత్సవాల సందర్భంగా పలు గ్రామాలలో చెక్కభజనలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా బండి ఆత్మకూరు లోని శివాలయంలో బుధవారం మధ్యాహ్నం గ్రామ ప్రజలందరికీ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా సమాచాత్మకమైన గ్రామాలైన ఈర్నపాడు, కడమల కాల్వ, లింగాపురం,భోజనం తదితర గ్రామాలలో ఎస్ఐ జగన్మోహన్ పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమాలలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరగటంతో పోలీసులు ఊపిరిపించుకున్నారు.

### నాగలగుంట్లలో వినాయకుడి ప్రత్యేక పూజలు..


## పాల్గొన్న పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 16 ( పల్లె వెలుగు ) :వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని నాగలగుంట్ల గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని యువత, బెంగళూరు, హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువకులు, గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు నాగార్జున రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలను తొలగించి సకల శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వర స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని విఘ్నేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం వినాయక చవితి వేడుకలను గ్రామంలోని యువత అందరూ కలిసికట్టుగా నిర్వహించి విజయవంతం చేసినందుకు వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.35 లక్షలతో జంబో షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16 ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.35 లక్షల చీూదీూ=ణ నిధులతో నిర్మించనున్న జంబో షెడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్, కార్యదర్శి మరియు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమంతో పాటు వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మార్కెట్ యార్డులో త్వరలో రూ.1.5 కోట్లతో రైతు బజార్ ఏర్పాటు చేయడంతో పాటు, అసంపూర్తిగా ఉన్న మరో జంబో షెడ్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే మార్కెట్ యార్డు భద్రత కోసం జజుు నిఘా కెమెరాల ఏర్పాటు, రైతుల పంటల నిల్వకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజ్/వేర్‌హౌస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు వ్యవసాయ ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మార్కెట్ యార్డు మౌలిక వసతులు మెరుగుపడటంతో రైతులకు, వ్యాపారులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లు, కార్యదర్శి, సిబ్బంది, ఐజు, యార్డు వ్యాపారులు, రైతులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాజులపల్లెలో వినాయకుని లడ్డూ వేలం పాటలు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో వినాయకుని




విగ్రహాల వద్ద లడ్డూను వేలం పాట నిర్వహించారు. బుధవారం వినాయకుడి నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన ఈ వేలం పాటలు పోటాపోటీగా కొనసాగాయి. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నారాయణరెడ్డి రూ.18 వేలు, మెట్ట వద్ద పాశం సుభాష్ రూ.18వేలకు వేలం పాటల్లో లడ్డలను దక్కించుకున్నారు. అలాగే ఆర్ఎస్ గాజుల పల్లెలో పాశం బ్రదర్స్ రమణ, శ్రీను రూ.46 వేలు,రూ 36 వేలకు దక్కించుకున్నారు.ఈ లడ్డూను పొందిన వారికి వినాయకుని ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు.

## శ్రీ అవధూత కాశినాయన ఆలయంలో లడ్డూ వేలం.. రూ.1.17 లక్షలకు దక్కించుకున్న హరికృష్ణ రెడ్డి



కాశినాయన, సెప్టెంబర్ 16 ( పల్లె వెలుగు ): కడప జిల్లా కాశినాయన మండలం కొట్టాలపల్లె గ్రామంలో నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ వేలం పాటలో పెద్ద లడ్డూ, చిన్న లడ్డూను కోడూరు వెంకట సుబ్బారెడ్డి కుమారుడు కోడూరు హరికృష్ణ రెడ్డి రూ.1,17,000 (లక్ష పదిహేడు వేల రూపాయలు)కు దక్కించుకున్నారు. వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనగా, లడ్డూలను దక్కించుకునేందుకు పోటీ నెలకొంది. చివరికి కోడూరు హరికృష్ణ రెడ్డి అత్యధికంగా రూ.1.17 లక్షలు పాట పాడి పెద్ద లడ్డూ, చిన్న లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్థులు హరికృష్ణ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది.

## తల్లి ఆస్తి అక్రమంగా ఆన్‌లైన్ చేశారంటూ ఆరోపణ.. న్యాయం చేయాలని బాధితుడి వేడుకోలు



పోరుమామిళ్ల, సెప్టెంబర్16 ( పల్లె వెలుగు ) :వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం పులివీడు పంచాయతీ పరిధిలోని బొప్పాపురం పొలంలో ఉన్న తల్లి ఆస్తిని తన అన్న చాటకొండు జయన్న ఎలాంటి సరైన రికార్డులు, కుటుంబ సభ్యుల వివరాల అప్‌డేట్ లేకుండానే అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారని బాధితుడు ఆరోపిస్తున్నాడు.

బొప్పాపురం పొలం సర్వే నంబర్ 187-1లోని సుమారు 1.79 ఎకరాల భూమికి సంబంధించి ఈ వ్యవహారం జరిగిందని, దీనిపై పలుమార్లు పీజీఆర్ ద్వారా కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించినా తనకు న్యాయం జరగలేదని బాధితుడు వాపోతున్నాడు.

ఈ విషయంపై అధికారులను ప్రశ్నించగా ఇప్పటికే మూడు నోటీసులు జారీ చేశామని, సంబంధిత వ్యక్తి విచారణకు హాజరు కావడం లేదని అధికారులు తెలిపినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

అధికారుల తప్పిదం ఉంటే ఎవరిని ఆశ్రయించాలి?

భూమి ఆన్‌లైన్ నమోదు విషయంలో అక్రమాలు జరిగి ఉంటే పూర్తి స్థాయిలో విచారణ జరిపి, రికార్డులను పరిశీలించి తప్పులు ఉంటే సరిచేసి తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

అధికారుల స్థాయిలోనే తప్పిదాలు జరిగితే సామాన్య ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? అని ప్రశ్నిస్తూ, ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నాడు.

## మిద్దెల గ్రామంలో ఘనంగా శ్రీరామ యూత్ వినాయక నిమజ్జన వేడుకలు...



కాశినాయన, సెప్టెంబర్ 16 ( పల్లె వెలుగు): కడప జిల్లా కాశినాయన మండలంలోని మిద్దెల గ్రామంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి.మూడు రోజుల పాటు మండపం వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.బుధవారం సాయంత్రం వినాయక స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హారతుల అనంతరం మేళతాళాలు, డప్పుల నడుమ శోభాయాత్ర చేపట్టారు.యువత, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై గణేశ్ నినాదాలతో గ్రామాన్ని మార్మోగించారు. భక్తులు స్వామివారిని నిమర్జనానికి పంపుతూ వచ్చే ఏడాది మరింత వైభవంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వినాయక స్వామివారి లడ్డు వేలంపాటలో యర్రబల్లి ఓబయ్య రూ.70,000లకు పవిత్ర లడ్డూను గెలుచుకున్నారు.ఈ సందర్భంగా ఓబయ్య కుటుంబానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.వినాయక చవితి ఉత్సవాల విజయవంతానికి సహకరించిన గ్రామ పెద్దలు,దాతలు, యువత, మహిళలు, భక్తులందరికీ శ్రీరామ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజల ఐకమత్యంతో ప్రతి సంవత్సరం ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని శ్రీ రామ యూత్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ యూత్ కమిటీ సభ్యులు,మిద్దెల గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కల్లూరు ఎస్టేట్‌లో ముగిసిన 'న్యూ మద్దయ్య హోటల్' గణేశ్ నవరాత్రోత్సవాలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



సేవాభావం ఉట్టిపడేలా కల్లూరు ఎస్టేట్ పరిధిలోని 'న్యూ మద్దయ్య హోటల్' ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుడి తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. హోటల్ నిర్వాహకులు ఆవుల రవికుమార్, ఆయన సతీమణి ఆవుల రాణి దంపతుల సారథ్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. పూజా



భక్తిశ్రద్ధలు, కార్యక్రమాలతో పాటు మూడు రోజుల పాటు భక్తులకు, స్థానికులకు నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేపట్టారు. అనంతరం శోభాయాత్రగా తరలివెళ్లి బొజ్జ గణపయ్యను ఘనంగా నిమజ్జనం చేశారు.

ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ నాయకులు శేఖర్ ఆచారి మాట్లాడుతూ---న్యూ మద్దయ్య హోటల్ గణనాథుడి ఉత్సవాలు కల్లూరు ఎస్టేట్‌కు ఒక పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయని కొనియాడారు. రవికుమార్, రాణి దంపతులు తొమ్మిదేళ్లుగా భక్తిశ్రద్ధలతో వినాయకుడిని కొలవడమే కాకుండా, 'అతిథి దేవోభవ' అనే నానుడికి నిదర్శనంగా వేలాది మందికి కడుపునిండా అన్నం పెట్టడం మహోన్నతమైన కార్యమని ప్రశంసించారు. నిర్వాహకుల సేవాతత్పరత అందరికీ ఆదర్శనీయమని, గణనాథుడి కృపతో కాలనీ వాసులంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

మరో ముఖ్య వక్త ఆవుల ఆచారి మాట్లాడుతూ---తొమ్మిది వసంతాలుగా విఘ్నేశ్వరుని సేవను నిరాటంకంగా కొనసాగించడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. శేఖర్ ఆచారి వంటి పెద్దల అమూల్యమైన సూచనలు, ప్రోత్సాహం తమకు కొండంత బలాన్నిస్తున్నాయని స్పష్టం చేశారు. స్థానికులు, భక్తుల సంపూర్ణ సహకారంతోనే ఈ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించగలుగుతున్నామని, రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.

ఈ శోభాయాత్రలో ప్రముఖులు ప్రవీణ్ ఆచారి, బాలు ఆచారి, మురళి ఆచారి, మహేష్ ఆచారి, మల్లీ ఆచారి, రవీంద్ర ఆచారి, మహేంద్ర ఆచారి, మద్దయ్య, టాటా ఏసీ డ్రైవర్ మధు, అనిల్ ఆచారితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. 'గణపతి బాప్పా మోరియా' నినాదాల నడుమ బాణాసంచా వెలుగులు, డప్పు వాయిద్యాల మధ్య స్వామివారికి వీడ్కోలు పలికి నిమజ్జనం పూర్తి చేశారు.

## పెన్షన్లను తీసుకొని తాగుతున్నారు అని మాట్లాడిన ముఖ్యమంత్రి మాటలు వెనక్కి తీసుకోవాలి: సిపిఎం డిమాండ్.

పెన్షన్ దారులను అవమానించడం సరైనది కాదు :సిపిఎం ఆగ్రహం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. పెన్షన్ల ను తీసుకోని తాగుతున్నారు అంటూ కలెక్టర్లతో జరిగిన మీటింగ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలు సరైంది కాదు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్ తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా సిపిఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వము అధికారంలోకి రాకముందుకు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్గా అమలు చేసి చూపించామని ప్రగల్బాలు పలుకుతున్నారని అన్నారు . ముఖ్యంగా గత రెండున్నర సంవత్సరాల కాలంలో పెన్షన్ దారులు లక్షలాదిమంది ఎప్పుడు ఎప్పుడు అవకాశం వస్తుందా అని చూస్తే కేవలం పది రోజులు మాత్రమే అవకాశం ఇచ్చి అప్లై చేసుకోండని చెప్పడం చాలా దుర్మార్గమని అన్నారు . గత రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలు లేకపోవడం వలన ఇప్పుడు మున్సిపాలిటీ పంచాయతీ ఎలక్షన్లు దగ్గర పడుతుండడంతో ప్రజలకు ఏదో ఒకటి చేసి మళ్లీ మభ్య పెట్టేందుకు పెన్షన్ పథకాన్ని అప్లై చేసుకోండి అని పది రోజులు మాత్రమే సమయం ఇవ్వడం సరైనది కాదని అన్నారు . సిపిఎం పార్టీగా ఈ నెల చివరి వరకు అర్హులైన పెన్షన్ దారులందరూ అప్లై చేసుకునే విధంగా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు గత వైసిపి ప్రభుత్వ హాయంలో అమ్మబడి పథకం ఇస్తూ నాన్నబుడ్డిని కొనుక్కునేందుకు ప్రోత్సహిస్తుందని ఎద్దేవా చేశారని నేడు అదే విధంగా పెన్షన్ పథకాన్ని ప్రజలందరికీ పెద్ద ఎత్తున మేము ఇస్తున్నామని ప్రతినెల పండగలాగా జరుపుకోవాలని వందల కోట్లు దుర్వినియోగము చేయడం జరుగుతుందని చెప్పారు . ఇప్పుడు మళ్లీ మరికొంతమందికి ఇవ్వవలసి వస్తుంది అని అక్కర్సో ప్రజల పైన లేనిపోని అబండాలను వేయడం సరైనది కాదని అన్నారు . ప్రజలకు ఏ విధంగా సంక్షేమ పథకాన్ని దూరం చేయాలి అనే దూర్బుదితో ముఖ్యమంత్రి మాటలు ఉన్నాయని గతం నుండి చూస్తే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పేరు చెబితే ప్రజా సంక్షేమం కోసం ఏ ఒక్క పథకము గుర్తు రాదని తెలిపారు . ప్రజలకు సంక్షేమం కోసము ఏమాత్రం టిడిపి ప్రభుత్వం పనిచేయదని, మళ్లీ రుజువైందని కేవలం పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు మాత్రమే ఊడిగం చేసే విధంగా కూటమి ప్రభుత్వం పాలన ఉందని అన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకుపోతున్నామని మహానాడులో వేదిక పైన చెప్పడం పరిపాటు గా మారిందని మహానాడులో చెప్పిన విధంగా ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్టీఆర్ మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని కానీ కుటుంబం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నూతన మద్యం పాలసీని ఏర్పాటు చేస్తామని చెప్పి పట్టణాలకే కాకుండా గ్రామాలకు విస్తరించేలా పాలసీని మొదలుపెట్టి వీధికి ఒక బెల్ట్ షాపును పెట్టుకునేలా రాష్ట్రంలో పాలన ఉందని అన్నారు . మహిళలు కూటమి ప్రభుత్వాన్ని చీదరించుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల స్టంట్ కోసమే పథకాలను ప్రవేశపెడతారని మరోసారి రుజువైందని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

## ఐ న్యూస్ జర్నలిస్టులపై అక్రమ కేసులు హేయం

- అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న న్యాయశాఖ మంత్రి
- తక్షణమే అక్రమ కేసులు ఎత్తివేయాలి,జ ర్నలిస్టులను విడుదల చేయాలి
- కర్నూలు జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన సభలో వక్తలు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : జర్నలిస్టులపై అక్రమ కేసులు హేయం అ ని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఐ న్యూస్ జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు న మోదు చేయించి ఇబ్బందులకు గురిచే యడం హాస్యాస్పదం అని కర్నూలు జర్న లిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సత్తెన్న ఆరోపించారు.ఈ మేరకు బుధవా రం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కర్నూలు కర్నూలు జర్నలిస్టుల జా యింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర సన చేపట్టారు.కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్ రెడ్డి,సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణ రెడ్డి,భారతీ య చైతన్య యువజన (బీసీవై) పార్టీ జి ల్లా నాయకులు వరుణ్ కుమార్ యాదవ్,

సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, కార్యదర్శి నగేష్,డివైఎఫ్ ఐ జిల్లా కార్య దర్శి అబ్దుల్లా,ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాసులు,అలిండియా లాయర్స్ యూ నియన్ (ఐలు) నగర అధ్యక్షులు మహ మ్మద్ రఫీ,కార్యదర్శి బి.ఆజాద్,సీనియర్ న్యాయవాది జనార్దన్ లు తమ సంపూర్ణ మద్దతు తెలియచేసి మాట్లాడారు.జర్నలి స్టులపై అక్రమ కేసులు నమోదు చేసి,వా రి గొంతును అణిచివేసే ప్రయత్నాలను తీ వ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.ప్రజా సమ స్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికే యులపై కేసులు నమోదు చేయడం ప్రజా స్వామ్య వ్యవస్థలో ఆందోళన




కలిగించే పరిణామమని అన్నారు.ఐ న్యూస్‌కు చెం దిన జర్నలిస్టులపై నమోదు చేసిన కేసు లను వెంటనే ఎత్తివేసి,అరెస్టు చేసిన జర్న లిస్టులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తార ని తెలిపారు.ప్రజా సమస్యలు,ప్రభుత్వ పాలనలోని లోపాలు,అధికారుల వ్యవ హారాలను ప్రశ్నించడం మీడియా బాధ్య తలో భాగమని పేర్కొన్నారు.అలాంటి ప్ర శ్నించే గొంతులపై కేసులు పెట్టడం ద్వారా పాత్రికేయులను భయపెట్టే పరిస్థితి ఏర్ప డకూడదన్నారు.న్యాయశాఖ మంత్రి అధి కారాన్ని దుర్వినియోగం చేయడం సరికా దన్నారు.ఈ నేపథ్యంలో మంత్రిని బర్త్ ర ఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు.అక్రమ కేసులపై సంబంధిత మంత్రి వివరణ కూ డా ప్రజలకు తెలియజేయాల్సిన అవస రం ఉందన్నారు.జర్నలిస్ట్ లకు రాజ్యాం గం కల్పించిన హక్కులను,స్వేచ్ఛను కా పాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంద న్నారు.ప్రజాస్వామ్యంలో మీడియా స్వే చ్ఛను పరిరక్షించేందుకు జర్నలిస్టు సం ఘాలు,ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ని లవాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల స మస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరిన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళ నలు చేపడతామని ఈ సందర్భంగా వా రు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎ ఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు,డి.హె చ్.పి.ఎస్.జిల్లా కార్యదర్శి సి.మహేష్,ఏ. ఐ వై.ఎఫ్ నగర కార్యదర్శి ఎం.బీసన్న,సి పిఐ నాయకులు రామాంజనేయులు గౌ డ్,దావీదు,కర్నూలు జిల్లా జర్నలిస్ట్ సం ఘాల నాయకులు,నీలం సత్యనారాయ ణ,నాగరాజు గౌడ్,రామకృష్ణ,మద్దిలేటి, వి.విజయ్ కుమార్,గిలిగిత్త విజయ్ కు మార్,వివిధ ఛానల్స్ కెమెరామెన్ లు,జ ర్నలిస్ట్ లు పెద్దఎత్తున పాల్గొన్నారు. డిమాండ్లు : ఐ న్యూస్ జర్నలిస్టులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలి. అరెస్టయిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలి జర్నలిస్టులపై ఒత్తిళ్లు,వేధింపులు లేకుం డా చర్యలు తీసుకోవాలి. మీడియా స్వేచ్ఛను,పాత్రికేయుల హక్కు లను పరిరక్షించాలి.

# పరిశ్రమల అభివృద్ధితో పాటు స్థానిక ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత.

**● ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం. ● పరిశ్రమల స్థాపనను వేగవంతం చేయాలి. ● నంద్యాలలో పారిశ్రామిక ప్రాజెక్టులకు ప్రోత్సాహం.. ఎంఎస్ఎంఈలకు విస్తృత ప్రచారం. ● జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు పరిశ్రమల పరిధిలోని స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలకు సంబంధించిన భూ సమస్యలు, పర్యావరణ అనుమతులు, వెబ్‌ల్యాండ్ నవీకరణలు, పెట్టుబడి ప్రాజెక్టులు, ఎంఎస్ఎంఈలు, పర్యాటకాభివృద్ధి, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి




మాట్లాడుతూ రెయిన్ సిమెంట్స్ పరిశ్రమకు సంబంధించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న భూములు, తాగునీటి సమస్యలను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని పరిశ్రమల బృంద సభ్యులను ఆదేశించారు. రాచర్ల గ్రామంలో రెయిన్ సిమెంట్స్ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పరిశ్రమల యాజమాన్యాలు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, పరస్పర సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రారంభమైన ఎంఎస్ఎంఈ యూనిట్లను స్వయంగా పరిశీలిస్తానని, ఎంఎస్ఎంఈ పార్కులపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. సింగిల్ డెస్క్ విధానం కింద అందిన 36 దరఖాస్తుల్లో 27 పరిశ్రమలకు అనుమతులు మంజూరు కాగా, పరిశీలనలో ఉన్న 9 దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ సబ్సిడీ, పన్ను రాయితీలు తదితర ప్రోత్సాహకాల కింద ఐదు ఉత్పాదక, సేవా రంగ యూనిట్లకు రూ.52.27 లక్షల రాయితీ ప్రయోజనాలు మంజూరు చేసేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. శ్రీశైలం సీ ప్లేన్ టెర్మినల్‌కు సంబంధించి డిసెంబర్‌లోగా పబ్లిక్ హియరింగ్ నిర్వహించాలని, హెలిపోర్ట్‌కు అవసరమైన భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎన్. అరుణతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నెట్టేకల్‌లో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండల పరిధిలోని



నెట్టేకల్ గ్రామంలో గణేష్ నిమజ్జన వేడుకలను బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కృష్ణ గుడి ఆవరణంలో వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన వినాయక లడ్డూ వేలంలో గ్రామానికి చెందిన రవీంద్ర సింగ్ రూ.25 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. అదేవిధంగా కలశం వేలంపాటలో మహేష్ యాదవ్ రూ.9,100కు కైవసం చేసుకున్నారు. గ్రామంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో అత్యధికంగా లడ్డూ వేలం పలకడం ఈ మండపంలోనే జరగడం విశేషంగా నిలిచింది. గత మూడు రోజులుగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్ నిమజ్జన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తాలూకా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండప నిర్వాహకులు, గ్రామ ప్రజలతో పాటు వీరారెడ్డి యాదవ్, నాగిరెడ్డి యాదవ్, రాధాకిసాన్ సింగ్, ప్రహ్లాద్, రెహమాన్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఓటమి తర్వాత ఇష్టారీతిన మాట్లాడటం సరికాదు.

ఆదోని (పల్లె వెలుగు): ఎన్నికల్లో ఓటమి అనంతరం




మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు సరికావని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మతో పాటు టీడీపీ నాయకులు విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడుతున్న సాయి ప్రసాద్ రెడ్డి, తాను మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఆదోని నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదోని నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్న నాయకత్వంపై విమర్శలు చేసే ముందు గతంలో తాము ప్రజలకు ఎంత మేరకు అందుబాటులో ఉన్నామో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే పరిస్థితులు లేకపోయాయని టీడీపీ నాయకులు ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ, శాంతి, భద్రతతో పాటు తమ సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. “బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యేగా ఎదగడం కొందరికి ఇష్టం లేదా? బీసీలు రాజకీయంగా ఎదగకూడదా?” అని టీడీపీ నాయకులు ప్రశ్నించారు. సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే అంశంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.
ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం విమర్శలకు పరిమితం కావడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. అభివృద్ధిపై మాట్లాడే ముందు గతంలో అధికారంలో ఉన్న సమయంలో చేపట్టిన పనులు, సాధించిన ప్రగతిపై ప్రజలకు సమాధానం చెప్పాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, టీడీపీ నాయకులు ఉమ్మి సలీం, శ్రీకాంత్ రెడ్డి, సాదీ రావుఫ్, రామచంద్ర, మాధవ, ఓంకార్, బజారప్ప, బంగారు బాబు, మల్లికార్జున, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ నగర్‌లో నూతన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల




పట్టణంలోని 38వ వార్డు పరిధిలోని వైఎస్సార్ నగర్ కాలనీలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. 38వ వార్డు టిడిపి ఇంచార్జి , బేడ బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బైరెడ్డి శబరి ప్రత్యేక సహకారంతో ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్‌ను స్థానిక ప్రజల వినియోగార్థం ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎంపీ నిధుల నుంచి ఈ వాటర్ ప్లాంట్ ను శాక్షన్ చేపించడం జరిగిందని వైఎస్సార్ నగర్ ప్రజల దీర్ఘకాలిక తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశామని తెలిపారు. వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు వైయస్సార్ నగర్ సమస్యల పట్ల త్వరితగతిన స్పందించడం ఎంతో అభినందనీయమని అన్నారు . ప్రజల సంక్షేమం, వార్డుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలు గుర్తించి వాటిని పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని అన్నారు. వార్డు ప్రజల సంక్షేమం కోసం, వారి తాగునీటి కష్టాలను తీర్చాలనే సంకల్పంతో వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు గారు ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సహకారం తీసుకుని ఈ ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి చొరవతో వైఎస్సార్ నగర్ ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందుబాటులోకి రావడం సంతోషకరం అని . ?వార్డులో ఎలాంటి సమస్యలున్నా ఎల్లప్పుడూ ముందుండి పరిష్కరించే సమర్థవంతమైన నాయకత్వం తాటికొండ బుగ్గరాముడిదని, భవిష్యత్తులో కూడా వైఎస్సార్ నగర్ మరియు 38వ వార్డు పరిధిలో మౌలిక వసతుల కల్పనకు, కాలనీల సమగ్ర అభివృద్ధికి నాయకులందరం కలిసికట్టుగా అండగా ఉంటారని , ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు .
కార్యక్రమ నిర్వాహకులు, 38 వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ కాలనీ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో ఎంపీ బైరెడ్డి శబరి సహకారం, మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆశీస్సులతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు, రసూల్ బాషా, మరాఠీ సూరి, బాబురావు, ప్రసాద్ రెడ్డి, సౌభాగ్యవతి, పద్మావతి, మేషక్, షబ్బీర్, గౌండ ఖలీల్, చందు, సలీం, పరమేష్, కార్తీక్, బబ్లు, గోవింద నాయుడు , జనసేన సురేష్ మరియు వార్డు నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగాపురంలో లడ్డు వేలం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమం సందర్భంగా లడ్డుకు వేలం నిర్వహించారు. సుమారు 5 కేజీల ఉన్న లడ్డును గ్రామానికి చెందిన భూమా మధుసూదన్ రెడ్డి అనే యువకుడు 11 వేల రూపాయలకు వేలంపాడి లడ్డూను దక్కించుకున్నారు. ఈర్నపాడు గ్రామంలో నిమజ్జనం సందర్భంగా 10 కేజీల లడ్డుకు వేలం నిర్వహించగా సిద్ధం రాజేశ్వర్ రెడ్డి అనే యువకుడు 10,200 రూపాయలకు వేలం పాడి లడ్డూను తగ్గించుకున్నారు. గణనాధుని చేతిలో ఉన్న లడ్డును దక్కించుకుంటే తమ ఇంట్లో అన్నీ శుభాలే జరుగుతాయి అన్న ఉద్దేశంతో వేలంపాడి యువకులు లడ్డును దక్కించుకున్నారు.

## మహానందిలో రూ.40 లక్షలతో రాతి మండప నిర్మాణం



మహానంది,పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలోని నంది సర్కిల్లో ఉన్న నల్లరాతి నంది విగ్రహానికి రక్షణగా రూ.40 లక్షలతో రాతి మండప నిర్మాణం కోసం గుంటూరుకు చెందిన లక్ష్మీఅపర్ణ, రవీంద్ర దంపతులు ముందుకు వచ్చి అంగీకరించినట్లుగా ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతినెల గర్భాలయం ఎదుట ఉన్న నంది విగ్రహానికి ప్రదోషకాలు పూజలు చేస్తున్నామన్నారు. అయితే అక్కడ జరిగే పూజలు, అభిషేకాల సమయంలో వసతి ఇబ్బందికరంగా మారినందున ఈ విధానాన్ని ఆరుబయట ఉన్న భారీ నల్లరాతి నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన దాతలతోనే ఈ మండపాన్ని సైతం నిర్మించడానికి అదే దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వారిని స్వగృహంలో సత్కరించారు.

## మహానందిలో వినాయక నిమజ్జన వేడుకలు





మహానంది, పల్లె వెలుగు మహానంది సమీపంలోని అయ్యన్న అరుగు తెలుగు గంగ వినాయక ఘాటు వద్ద మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి,గణేష్ కేంద్ర సమితి సభ్యులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగు గంగకు జల హారతి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మొదటి మట్టి వినాయకుని నిమర్జనం చేసి వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఘననాధులు మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం సమీప నీటి కుంటలలో వినాయకుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు భూమా సుబ్బరామయ్య, గద్వాల రామకృష్ణ , కాకర్ల శివ, సుబ్బరాయుడు, రమణయ్య, రమేషు,పలువురు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఎలాంటి అభ్యంతరాలు లేవు.

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల పోలింగ్



కేంద్రాల ఏర్పాటుపై ఎటువంటి అభ్యంతరాలు రాలేదని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలకు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రచురించడం జరిగింది అన్నారు. ఈ ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు క్లైములు మరియు సూచనలు స్వీకరించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులకు గడువుగా ఎటువంటి అభ్యంతరాలు క్లైములు సవరణకు సంబంధించి సూచనలు అందలేదని తెలిపారు. సమావేశంలో ముసాయిదా జాబితాపై ఎటువంటి అభ్యంతరాలు లేవని నమోదు చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

## వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ దీక్ష కార్యక్రమం.



రుద్రవరం. పల్లె వెలుగు : వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ బుధవారం రుద్రవరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు ఎస్ హుస్సేన్ భాష, ఉపాధ్యక్షులు శ్రీనివాసు, కోశాధికారి సుధాకర్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16 నుంచి తహసిల్దార్ కార్యాలయం ఎదుట సహాయ నిరాకరణ ఉద్యమం దీక్ష శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. వీఆర్ఏలకు కనీస వేతనం అమలు చేయాలని, నామినీలకు వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని తదితర డిమాండ్లతో దీక్ష శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com